www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 15 డిసెంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



బిఎల్‌ఒపై దాడిచేసిన వారిని శిక్షించాలి


ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న బిఎల్‌ఒలు

ప్రజాశక్తి-రామచంద్రపురం
ఎన్నికల విధులు నిర్వహిస్తున్న బిఎల్‌ఒపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని రామచంద్రపురం విఆర్‌ఒల సంఘం ఆధ్వర్యంలో బిఎల్‌ఒలు ఆర్‌డిఒ సుధా సాగర్ కు వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో విఆర్‌ఒ పార్థసారథి పై అదే గ్రామానికి చెందిన మల్లిబాబు అనే వ్యక్తి దాడి చేసి గాయపరచడాన్ని ఈ సందర్భంగా వారు ఖండించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని విధులలో ఉన్న బిఎల్‌ఒలకు రక్షణ కల్పించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతకుముందు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద వారంతా నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

3వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం
తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం మూడో రోజుకు చేరుకుంది. సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొని తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని నిరసన తెలిపారు. టిడిపి,జనసేన పార్టీల నాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు.

అమలాపురం అంగన్‌వాడీ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని అంగన్‌వాడీలు సమ్మెబాట పట్టారని అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ లను ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చాలని కోరుతూ ఈ సమ్మె చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలపై గత 3రోజులుగా సమ్మె చేస్తున్నా అధికారులకు చలనం లేదని సమ్మెకు సంబంధించి పోరాటంతోనే హక్కులు సాధించుకోవాలని అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా ట్రెజరర్ అమ్ములు మాట్లాడారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్య దర్శి దుర్గా ప్రసాద్, బలరాం మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచుతానని గతంలో హామీ ఇచ్చారని హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు అమలు కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకృప, బేబీ గంగారత్నం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్ మినీ వర్కర్స్ పాల్గొన్నారు. **రామచంద్రపురం** తమ డిమాండ్ల కోసం మూడు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు గురువారం కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి ఎం.దుర్గ, వి.వీరలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ 3 వ రోజు సమ్మె ప్రారంభించారు. అందులో భాగంగా రామచంద్రపురం, కె.గంగవరం మండలాలకు చెందిన


అమలాపురంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి, పాల్గొన్న కె.కృష్ణవేణి

అంగన్వాడీలు అధిక సంఖ్యలో సమ్మె శిబిరానికి చేరుకున్నారు.ఈ సమ్మెని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు గాలంకి చిట్టిబాబు మాట్లాడారు. సమ్మెలో అంగన్‌వాడీ జిల్లా సెంటర్ వాసంశెట్టి సూర్యకుమారి, మండలఅధ్యక్షులు విజయలక్ష్మి, శ్రీదేవి, సెక్టార్ లీడర్స్ జబీరా, దుర్గ, వెంకటరత్నం, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.**మండపేట** తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె గురువారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనీస వేతనం, పిఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, పనిభారం తగ్గించాలని తదితర అంశాలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెకు అంగన్‌వాడీకి వచ్చే లబ్ధిదారులు తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభుత్వ ఎస్ బేబీ, ఆదిలక్ష్మి, సిహెచ్ రాణి, మంగాదేవి, జానకి, అనంత, దేవకి, దుర్గా, వజ్రం తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న అంగన్‌వాడీలకు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, జనసేన సమన్వయకర్త గుండుబోగులు పెద్దకాపు మరియు టిడిపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ


రామచంద్రపురంలో కళ్లకు గంతలతో అంగన్‌వాడీల నిరసన


అంగన్వాడి ఉద్యోగులుడిమాండ్ చేస్తున్న న్యాయబద్ధమైనటువంటి కోరికలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొంతు రాజేశ్వరరావు, ఈలి శ్రీనివాస్, రాపాక రమేష్, గెద్దం మహాలక్ష్మి ప్రసాద్, వర్ధినీడి బాబ్జీ, దొడ్డా జయరాం, కంచి విశ్వనాధం, ఇంటి మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** అంగన్ వాడి కార్యకులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ ను తక్షణమే పరిష్కరించాలని జనసేన పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పితాని బాలకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద జయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్ వాడి కార్యకర్తలు మరియు సహాయకులు చెవిలో పూలు పెట్టుకుని నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ నిరసనలో అత్తిలి బాబురావు, మద్యంశెట్టి పురుషోత్తం, మోకా బాల ప్రసాద్, సానబోయిన వీర భద్ర రావు, మాదాల శ్రీధర్, దూడల స్వామి సమ్మెకు సంఘీభావం తెలిపారు. దీక్షల్లో సిపిఎం నాయకుడు సఖిలే సూర్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య, అంగన్‌వాడి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు దుర్గా మహేశ్వరి, విజయ, జి.మంగాయమ్మ తదితరులు 500 మంది అంగన్ వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు పాల్గొన్నారు.


మడుపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద మూసి తలుపులు తెరుస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాల ఆక్రమణ

సమ్మెకు వ్యతిరేకంగా ప్రభుత్వం దుశ్చర్య

ప్రజాశక్తి-యంత్రాంగం
అంగన్‌వాడీలు సమ్మె బాట పట్టడంతో మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం తాళాలు పగలకొట్టి ప్రభుత్వ అధికారులు తెరిచారు. **ముమ్మిడివరం** అంగన్ వాడీలు చేస్తున్న సమ్మెతో గత 3 రోజులుగా మూతపడ్డ సెంటర్ల తాళాలను రెవెన్యూ మరియు సచివాలయ అధికారులు గురువారం పగల గొట్టించారు. నగర పంచాయతీ పరిధిలో మూత పడ్డ అంగన్ వాడి సెంటర్ల తాళాలను పగల గొట్టించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుండి సెంటర్ల ను నడిపించే విధంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చర్యలు చేపట్టారు.కోన్ని చోట్ల స్థానికుల అభ్యంతరాలను సైతం పక్కన పెట్టీ మరి తాళాలు పగల గొట్టడం గమనార్హం. **అయినవిల్లి** మండలంలో అంగన్‌వాడీల సమ్మె చేస్తున్న కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అయినవిల్లి మండలంలోని 74 అంగన్‌వాడీ కేంద్రాలకు తాత్కాలిక ఇంఛార్జి ఐసిడిఎస్ సూపర్వైజర్, సచివాలయంలో పని చేస్తున్న వారిని నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అని ఎంపిడిఒ తాడి వెంకట చార్యులు తెలిపారు. ఇన్ ఛార్జ్ గా నియమింపబడిన వారు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించాలన్నారు. సమావేశంలో మడుపల్లి కార్యదర్శి రామచంద్రరావు, ఐసీడీఎస్ సూపర్ వైజర్, సిబ్బంది పాల్గొన్నారు. **కాట్రేనికోన** మండల పరిధిలో గురువారం మధ్యాహ్నం అధికారులు నాలుగైదు అంగన్వాడి కేంద్రాలను సచివాలయ సిబ్బందితో తెరిసినప్పటికీ పిల్లలు ఎవరు రాలేదు.


మామిడికుదురులో అంగన్‌వాడీలకు మద్దతుగా టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు


ముమ్మిడివరంలో అంగన్ వాడీల దీక్షకు మద్దతు తెలిపిన జనసైనికులు


మండపేటలో మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మె


ముమ్మిడివరం అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలు గొడుతున్న అధికారులు


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ చిర్ల, కలెక్టర్ శుక్లా

రైతుల శ్రేయస్సు కోసం కృషి

ప్రజాశక్తి-ఆలమూరు
రైతుల శ్రేయస్సు కొరకు వైకాపా ప్రభుత్వం అహర్నిశలు కషి చేస్తుందని కొత్తపేట ఎంఎల్ఎ రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని మడికి, బడుగువానిలంక కు చెందిన రైతుల సారవంతమైన భూములు గోదావరికి సంభవించిన వరదల వలన నది గర్భంలో కలిసిపోయాయి. రైతుల సూచనల మేరకు ఎంఎల్ఎ చిర్ల పైప్ లైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సహకారంతో 1.5 కిలోమీటర్ల మేర రూ.41.83 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న స్టోన్ ఫిక్సింగ్ ప్లాట్ఫారం (గ్రోయన్స్)కు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ లంక భూములను కాపాడేందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం పూర్తిగా సన్నద్ధమైందని ఏప్రిల్ 31 నాటికి వాటి నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణపు పనులు జరిగే సమయంలో రైతులు అన్ని విధాల సహకరించాలన్నారు. ఐపిఎల్ జిఎం పి.సత్యశ్రీనివాసు, ఎన్.బాజీవలి, సిఇఇఎన్సిఆర్ సతీష్ కుమార్, ఎస్ఇ జి.శ్రీనివాసు, ఇఇ కాశి విశ్వేశ్వరరావు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎఎంసి ఛైర్మన్ యనమదల నాగేశ్వరరావు, వైసిపి నేతలు, తహశీల్దార్ ఐపి.శెట్టి పలువురు జల వనరుల శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కదం తొక్కిన ఆశాలు

సిఐటియు ఆధ్వర్యంలో 36 గంటల నిరవధిక దీక్ష

ప్రజాశక్తి-అమలాపురం
రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమ సమస్యల



ధర్నాలో పాల్గొన్నసిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి

మీద డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద గురువారం సిఐటియు ఆధ్వర్యంలో 36 గంటల నిరవధిక దీక్ష ప్రారంభించారు. జిల్లా నలుమూల నుండి పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు కలెక్టరేట్ వద్దకు చేరుకుని తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం పరిశీలించి తమ సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ ధర్నా ను ఉద్దేశించి పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి, నూకల బలరామ్, దుర్గా ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఆశ వర్కర్ల వేతనాలు వెంటనే పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారాన్ని తగ్గించాలని, ఎఎన్ఎం ట్రైనింగ్ అయిన ఆశ వర్కర్లకు ఎఎన్ఎం పోస్టు ఇవ్వాలని ,గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,


కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ కి జాబ్ చార్ట్ ప్రకటించాలని, కోవిడ్ కాలంలో అనేకమంది ఆశ వర్కర్లు చనిపోయారని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అలాగే అర్బన్ హెల్త్ సెంటర్లో జనాభా 2500 మించి ఆశ వర్కర్లకు ఇవ్వకూడదని అలాగే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకి బిల్డింగ్ వర్కర్స్ జిల్లా నాయకులు మోహన్‌రావు, అంగన్‌వాడీ నాయకులు, టిడిపి, జనసేన నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ ధర్నాలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్తేర్ రాణి, ఉమామహేశ్వరి, సీత, వరలక్ష్మి, సుభాషిని, దుర్గా, ధనలక్ష్మి పద్మ, భువనేశ్వరి, ఈశ్వరి, దేవి, నాగమణి, బాలవేణి, దుర్గా లక్ష్మీ, అంజలి, దేవి ఉమా ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎంఎల్‌ఎ వేగుళ్ల

క్విజ్ విజేతలకు అభినందన

ప్రజాశక్తి-మండపేట
స్థానిక టిడిపి కార్యాలయంలో రిలయన్స్ క్విజ్ విజేతలను ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు గురువారం అభినందించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన రిలయన్స్ క్విజ్ -2023 పోటీలలో స్థానిక గౌతమీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఎస్.పావని దుర్గ, ఎస్.దీక్షితలు మొదటి స్థానం సాధించి సుమారు రూ.50 వేలు విలువ చేసే రెండు ల్యాప్‌టాప్ లను బహుమతులుగా గెలుచుకున్నారు. విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పి.రామ చంద్రరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి.హెచ్.శోభావళి ఉపాధ్యాయిని వి.సూర్య లతలను ఎంఎల్ఎ వేగుళ్ల అభినందించారు.


'మిచౌంగ్' నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

ప్రజాశక్తి -కాట్రేనికోన
మిచౌంగ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న గృహాలు, వరి, ఉద్యాన పంటలను మండలంలో గురువారం అధికారులతో కూడిన కేంద్ర బృందం పరిశీలించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ తెలిపారు. కాట్రేని కోన మండల పరిధిలోని గెద్దనపల్లి, చింత అన్నవరం, కొప్పుగుంట, కంది కుప్పలో గ్రామాల్లో దెబ్బతిన్న గృహాలను కేంద్ర బృందం పరిశీలించిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు మహేంద్ర చందేలియా మరియు కేంద్ర మంత్రిత్వ శాఖ గ్రామీణ అభివృద్ధి సహాయ కమిషనర్ చాచాత్ సింగ్, ఆర్‌డిఒ తదితర అధికారులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటు ందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అదనపు సంచాలకులు మహేంద్రా చాందేలియా తెలిపారు. మండలంలో అనాతవరం పంచాయతీ పరిధిలో వర్షాలకు దెబ్బతిని, నీట మునిగిన పంట పొలా లను గురు వారం కేంద్ర బృం దం పరిశీలించి, నష్ట అంచనాలను నమోదు చేసింది. ఈ సందర్భంగా పలువురు రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను బందానికి మొరపెట్టుకున్నారు. ఈ బృందంలో గ్రామీణాభివద్ధి మంత్రిత్వశాఖ సహాయ కమిషనర్ చాచట్ సింఘ్, జెసి నుపూర్ అజయ్, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు తదితరులు పాల్గొన్నారు.


కాట్రేనికోన మండలంలో వివరాలు సేకరిస్తున్న కేంద్ర బృందం

రెండు గ్రామాల్లో బాబు ష్యూరిటీ

ప్రజాశక్తి - అంబాజీపేట
మండలంలోని కె.పెదపూడి, ఇరుసుమండ గ్రామాల్లో టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆధ్వర్యంలో టిడిపి జనసేన శ్రేణులు గురువారం భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు మహానాడులో ప్రకటించిన పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి డివి.సత్యనారాయణ, టిడిపి ఎస్‌సి నాయకులు చిన్నం బాల విజయరావు, పెదపూడి శ్రీనివాసరావు, చిక్కం పల్లంరాజు, పిచ్చెట్టి హరిబాబు, ఆకులు సూరిబాబు, సుంకర గణపతి తదితరులు పాల్గొన్నారు.


కె.పెదపూడిలో జరిగిన కార్యక్రమంలో టిడిపి, జనసేన శ్రేణులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆశీర్వాదం


ఏడిదలో 'వికసిత్ భారత్'

ప్రజాశక్తి-మండపేట
మండలంలోని ఏడిద గ్రామ సచివాలయంలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమం గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వము అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ప్రగతి ప్రజలకు వివరించారు. కార్యక్రమములో ఎంపిడిఒ ఐదం రాజు, ఎఒ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం
రాష్ట్ర సంఘం పిలుపుమేరకు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్, అప్‌గ్రేడేషన్, పిఎఫ్ అకౌంట్, డివైఇఒ పోస్టులు, అర్బన్ ఎంఇఒ పోస్టులు మున్సిపల్ ఉపాధ్యాయులకు కేటాయించడం వంటి డిమాండ్ల పరిష్కారం నిమిత్తం శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జిల్లా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామనిందిగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి వెంకటేశ్వరరావు, ఎం టి వి ఏ ఎస్ సుబ్బారావు అన్నారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్టూ'నిజం'



నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- కలెక్టరేట్ వద్ద అఖిలపక్ష నాయకుల డిమాండ్
- ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి - అమలాపురం
రాష్ట్రంలో అనావృష్టి, అతి వృష్టి పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రస్తుత విపత్కర పరిస్థితిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని అఖిలపక్ష నాయకులు గురువారం డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా చేసి అనంతరం కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావం, మిచౌంగ్ తుపాను వల్ల రైతులు నష్టపోయారని తెలిపారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులైన తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, సోమశిల, కండలేరుల్లో గత సంవత్సరం నవంబర్ 22 నాటికి 743.10 టి ఎం సిలు నీటి నిల్వలు ఉండగా, ప్రస్తుతం 298.64 టి ఎం సిలు ఉన్నాయని తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో 2.75 మీటర్లు, కోస్తా ప్రాంతంలో 1.19 మీటర్లు. రాష్ట్ర వ్యాప్తంగా 188 మీటర్లు భూగర్భ జల మట్టం తగ్గిపోయిందన్నారు. దీని ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో 10 లక్షల హెక్టార్లలో సాగు జరగకపోవడంతో భూములు బీళ్లుగా మారిపోయా యన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 జిల్లాల్లో సుమారు 470 మండలాల్లో ఈ సంవత్సరం నవంబర్ వరకు 32.8 శాతం తక్కువ వర్షపాతం నమోదయ్యిందన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డ్రెయిన్లు, కాలువలు పూడుకుపోవడం వల్ల సాగు భూముల్లో నీరు నిలబడిపోతోందన్నారు. దీనికి మిచౌంగ్ తుఫాన్ తోడవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో చమురు, సహజ వాయువుల వెలికితీతవల్ల సముద్రపు నీరు ఎగదన్ని తీర ప్రాంత రైతులు నష్టపోతున్నారని, ఈ పరిస్థితులను యుద్ధ ప్రాతిపదికన నివారించాలని కోరారు. మిచౌంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు రూ. 50 వేలు, వాణిజ్య పంటలకు రూ. 75 వేలు, ఉద్యాన పంటలకు రూ. లక్ష పరిహారం చెల్లించాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలన్నారు. వలసలను అరికట్టేందుకు గ్రామీణ ఉపాధి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు.కౌలు రైతులకు సెల్ఫ్ రిక్విజిషన్ పై ఇ-క్రాప్ నమోదు చేయాలని, ఇన్ పుట్ సబ్సిడీ అందచేయాలని కోరారు. ప్రస్తుత నిబంధనల్ని సడలించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమానికి ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనంద రావు, టిడిపి రాష్ట్ర నాయకుడు మెట్ల రమణ బాబు, మాజీ ఎంఎల్‌ఎ చిల్లా జగదీశ్వరి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ పెచ్చెట్టి విజయ లక్ష్మి, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వర రావు, జిల్లా కమిటి సభ్యులు జి.దుర్గా ప్రసాద్ ఎన్.బలరాం, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పిసిసి ఉపాధ్యక్షుడు ఎం. శ్రీమన్నారాయణ, సిఐటియు జిల్లానాయకులు దుర్గా ప్రసాద్ వి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రైతులు అఖిలపక్ష పార్టీల నాయకులు

భీమేశ్వరుని హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కార్తీక మాసం పురస్కరించుకొని ద్రాక్షారామభీమేశ్వర స్వామి వారి ఆలయానికి హుండీల ద్వారా రూ.36,44,457లు ఆదాయం లభించిందని ఆలయ ఇఒ తారకేశ్వరరావు తెలిపారు. గురువారం హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్, వేగాయమ్మ పేట జమిందార్ వాడ్రేవు సుందర రత్నాకర్ రావు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక త్రవ్వకాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అమలాపురం

అక్రమ ఇసుక తవ్వకాలపై టిడిపి నాయకులు గురువారం డిఆర్ఒకు ఫిర్యాదు చేశారు. కొత్తపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు సత్యానందరావు మాట్లాడుతూ కోనసీమలో ఎక్కడైనా ఇసుక తవ్వకాలు జరిపితే హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేసినా రాష్ట్రంలో మరిముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గంలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని రావులపాలెం మండలం ఊబలంక, ఆలమూరు మండలం జొన్నాడ, జిల్లా సరిహద్దు కడియపు, గోపాలపురం 3 రీచ్ లలో ఇసుక తవ్వేస్తూ అక్రమంగా రవాణా చేసి కోట్లాది రూపాయలు దండుకొంటున్నారని అన్నారు. గతంలో అనుమతి పొందిన జె.పి.వెంచర్ సంస్థ గడువు ముగిసినా గాని అదే సంస్థ పేరిట ఇప్పటికి కూడా రసీదులు ఇస్తూ కోట్లాది రూపాయలు దండుకొంటున్నారని, ప్రభుత్వానికి చెందాల్సిన సొమ్ముని ప్రవేటు వ్యక్తులకు చెందకుండా చర్యలు తీసుకోవాలని డిఆర్ఒకి ఫిర్యాదు అందజేశారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముత్యాల బాబ్జి, ధరణాల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, యల్లమిల్లి జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో యువత భవిష్యత్తు అంధకారం

ప్రజాశక్తి-మామిడికుదురు

వైసిపి ప్రభుత్వ పాలనలో యువత భవిష్యత్తు అంధకారంగా మారిపోయిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురు, గోగన్నమఠం గ్రామాలలో గురువారం జరిగిన టిడిపి జనసేన పార్టీల గ్రామస్థాయి సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి, జనసేన సమన్వయకర్త గుండుబోగుల పెద్దకాపు పాల్గొన్నారు. గొల్లపల్లి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రాగానే ప్రతీ యేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చి, అధికారం లోకి వచ్చాక ఒక్క ఉద్యోగం కూడా వెయ్యకుండా నిరుద్యోగులను దగా చేసారని అన్నారు. ఉద్యోగాలు లేక యువత పెడ దారులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లు విజయలక్ష్మి సురేష్, సాగి పాపయ్య రాజు, మెల్లేటి శ్రీనివాస్, బొంతు రాజేశ్వరరావు, ఈలి శ్రీనివాస్, సాగి పాపయ్య రాజు, సాగి సత్యం రాజు, భూపతిరాజు బొజ్జిరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రోత్సాహం

సురుచి అధినేత మల్లిబాబు

ప్రజాశక్తి-మండపేట

విద్యాభివృద్ధికి తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ అందిస్తానని సురుచి ఫుడ్స్ అధినేత, విద్యాదాత పోలిశెట్టి మల్లిబాబు అన్నారు. తాపేశ్వరం శ్రీ పోలిశెట్టి సత్తిరాజు శ్రీమతి భూషణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కార్తీక విద్యా వనసమారాధన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఏ రంగంలో ఆసక్తి ఉందో తల్లిదండ్రులు గమనించి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లదండ్రులతో కలిసి పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కతి కార్యక్రమం ఆకట్టుకున్నాయి.

మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్సి తోట త్రిమూర్తులు అన్నారు. గురువారం కపిలేశ్వరపురం మండలం నేలటూరు గ్రామంలో సర్పంచ్ కుక్కల వీరన్న ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంఎల్సి తోట ప్రారంభించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామంలో నిర్మించిన మినీ సామాజక భవనాన్ని ఎంఎల్సి తోట ప్రారంభించారు. అలాగే అంబేద్కర్ విగ్రహాల షెల్టర్లు, జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదరిక నిర్మూలనకు విశేష కృషి చేస్తున్న ఘనత సిఎం జగన్ కే దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమ దృష్టిలో చూసే సిఎం జగన్ మన రాష్ట్రానికి మంలా కావాలని ఎంఎల్సి తోట పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, తోట పృధ్వీ రాజ్, సర్పంచ్ కుక్కల వీరన్న, గ్రామ వైస్ ప్రెసిడెంట్, శనక్కాయల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

నీలపల్లి హైస్కూల్లో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - తాళ్లరేవు

నీలపల్లి జడ్పి హైస్కూల్లో మండల స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఎంపిపి రాయుడు సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల సజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ మేరకు నిరంతరం ప్రయత్నం చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు పలువురిని ఆలోచింపజేశాయి.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

పదో తరగతి రాసే విద్యార్థులకు వేట్లపాలెం శ్రీ రామకృష్ణ సేవాసమితి మందిరంలో యుటిఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్ను గురువారం పంపిణీ చేశారు. వేట్లపాలెం జి.మేడపాడు, పెద్ద బ్రహ్మదేవం, మర్రిపూడి, ఎల్లపల్లి పాఠశాలలకు చెందిన 325 మంది విద్యార్థులకు దాతలు గోలువాసు కందుల సతీష్, లక్ష్మీ మాధవ్ ఆర్థిక సహకారంతో పంపిణీ చేశారు. చెన్నయ్ రామకృష్ణ మిషన్ రఘునాయకానంద స్వామి చేతుల మీదుగా వీటిని అందించారు.

గ్రామాల్లో కానరాని స్వచ్ఛత

- దోమల నిలయాలుగా మారుతున్న వైనం
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

ప్రజాశక్తి-మామిడికుదురు(పి.గన్నవరం)

గ్రామాల్లో స్వచ్ఛత కాన రావడం లేదు. పరిస రాలు పరిశుభ్రంగా ఉంచుకోండి.. ఆరోగ్యవంతంగా జీవిం చండి.. అని అధికారులు, ప్రజాప్రతినిధులు ఊకదంపుడు ప్రచారం నిర్వహిస్తున్నారు. దానికి తోడు స్వచ్ఛత కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించే నాధుడే లేకపోవడంతో గ్రామాలు మురుగు కూపాలుగా మారి దుర్వాసనల మధ్య ప్రజల అవస్థలు పడుతున్నారు.

పంచాయతీ చెంతనే డంపింగ్ యార్డ్

గంటి పెదపూడి పంచాయతీ ప్రహరి పక్కనే సమీపంలో దుకాణాల చెత్త, ఇళ్లలో చెత్త పడవేయడంతో సమీపంలో పంటకాలువ డ్రైనేజీగా మారింది. రైతులకు స్వచ్ఛమైన సాగు నీరు అందక మురుగునీరుతో సాగు చేస్తుం డటంతో రైతులు దిగుబడులు తగ్గిపోయి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సీనియర్ వైసిపి నాయకుడు ఉన్నా సిసి రోడ్డు ఆధునికీకరణపై ఉన్న శ్రద్ధ పారిశుధ్యం, పంట కాలువపై దృష్టి సారించలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. పంచాయతీ సమీపంలో పరిసరాలు అధ్వానంగా మారి దుర్వాసన వ్యాపిస్తుండడంతో అసలు పంచాయతీ కార్యదర్శి, సచివాలయ కార్యదర్శులు స్వచ్ఛత గురించి పట్టదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



పి.గన్నవరం మండలం గంటి పెదపూడిపంచాయతీ ప్రహరీ వద్ద చెత్త



గంటి పెదపూడిలో చెత్తతో పూడుకుపోయిన పంట కాలువ

మురికి కాలువగా మారిన పంటకాలువ

పంచాయతీ పరిధి సమీపంలో కుందాలపల్లి రోడ్డులో ప్రధాన పంట కాలువ మురుగు డ్రైయిన్ను తలపిస్తున్నా ఇరిగేషన్ అధికారులకు పట్టదా అని అధికారుల తీరును విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధి కారులు దష్టి సారించి పంచాయతీ సమీప చెత్తకుప్పలు, మురుగు డ్రైనేజీ, పంటకాలువ లపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామాలలో పారిశుధ్యం అధ్వానంపై పి.గన్నవరం ఇఒపిఆర్డి జి.ఉమామహేశ్వరం ను వివరణ కోరగా ఆయన ఫోన్లో అందుబాటులో లేరు

డిమాండ్లు నెరవేరే వరకు నిరవధిక సమ్మె

గ్రామీణ తపాలా ఉద్యోగులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గురువారం మూడవ రోజుకు చేరింది.. స్థానిక ప్రధాన కార్యాలయం ఎదుట ఏర్పాటైన సమ్మె శిబిరాన్ని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఎన్ఎఫ్పిఇ సంఘం పిలుపుమేరకు గురువారం నుండి ఆ సంఘ సభ్యుడు ఎండిఎం షరీఫ్ సమ్మెలో పాల్గొన్నారు. రామచంద్రపురం బ్రాంచ్ పరిధిలోని 160 మంది ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు.. అధికారులు తమ వాట్సాప్ గ్రూపులో బెదిరింపులకు పాల్పడడానికి నిరసనగా అన్ని అధికారిక వాట్స్అప్ గ్రూపుల నుంచి సభ్యులంతా వైదలగాలని బ్రాంచ్ ఉద్యోగ సంఘాల నాయకులు వై సర్వన్రాజు,ఎస్వీవి మునేశ్వరరావు,వై కామేశ్వరి, పి.గణేష్ కుమార్, జి రామకష్ణ వి.తేజస్వినిలు పిలుపునిచ్చారు సభలో పెన్షనర్ల సంఘం నాయకుడు బిఆర్.గంగాధరం, వి. వీరయ్య చౌదరి, జి.రామకృష్ణ చౌదరి,



రామంచంద్రపురంలో సమ్మెలో పాల్గొన్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

సిహెచ్.ప్రశాంత్, ఎస్కే వల్లి, ఎంసూర్యరాయణ తదితరులు ప్రసంగించారు. **మండపేట** గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేరేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుం దని సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తపాలా ఉద్యోగ సంఘ నాయకులు కొండపల్లి సూర్యనారాయణ అన్నారు. నిరవధిక సమ్మె మూడవరోజు సందర్భంగా గురువారం లంచ్ హవర్ లో సబ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్లకు మద్దతు గా ఉద్యోగులతో కలిసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఎ౦ ఇజిడిఎస్ కార్యదర్శి ఎండి ఎం.షరీఫ్ తమ సంఘ పిలుపుమేరకు తాను సమ్మెలో పాల్గొం టున్నట్లు తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా డిపార్ట్మెంట్ ఉద్యోగులతో పాటు పెన్షనర్ ఉద్యోగులు మద్దతు తెలియజే యడంపట్ల గ్రామీణ తపాలా ఉద్యో గుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పోస్ట్మాన్ ఉద్యోగుల కార్యదర్శి కె.ఈశ్వర రావు, జి.వెంకట్రావు, వి.గోవింద్, ఎం.అనూష, కె.అనూష, ఎస్.దుర్గాదేవి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు


ఇంధనాలు పొదుపుగా వినియోగించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ఇంధనాలు బాధ్యత యుతంగా పొదుపుగా వినియోగించి భావిత రాలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి గడియారపు స్తంభం వరకు ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ర్యాలీని నిర్వహించారు ఈ ర్యాలీని స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు అనంతరం జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలపై పోస్టర్ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విద్యుత్ వినియోగంలో పొదుపు రేపటి వెలుగులకు సాకారం అవుతుందన్నారు. విద్యుత్ ను పొదుపుగా వినియోగించడం పై వినియోగదారుల్లో, గహాల్లో , పరిశ్రమల్లో, వ్యాపార సముదా యాల్లో ముఖ్యంగా యువతకు అవగాహన పెంపొందించాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందన్నారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిం చనున్న జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల నిర్వహణ ద్వారా విద్యుత్తును ఏ విధంగా పొదుపుగా వాడాలన్న అంశాలపై అవగాహన పెంపొందిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయుటకు ఇంధన వనరుల మీద అత్యంత శ్రద్ధ కనబరు స్తోందన్నారు. ఈ మేరకు యువత, విద్యార్థులను ఇటువంటి అవగాహన కార్యక్రమా ల్లో పాల్గొనేలా చేస్తూ అవగాహనను పెంపొందిం చాలన్నారు. ట్రాన్స్ కో ఇఇ మోకా రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14న ర్యాలీని ప్రారంభిం చామన్నారు. ఈనెల 15 న అవగాహన సదస్సులు, విద్యార్థులకు పెయిం టింగ్ పోటీలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈనెల 16న ఇంజినీరింగ్ కళాశాలల విద్యు త్ పొదుపు యొక్క ఆవశ్యకతపై కార్యక్రమాలు , 17న విద్యార్థులకు వ్యాస రచన మరియు వకత్వ పోటీలు, ఈ నెల 18 న విద్యుత్ పొదుపు సూచనల కరపత్రాలను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రభుత్వ శాఖలకు అంద జేయుట మరియు విద్యుత్ పొదుపు కు సంబంధించిన హోర్డింగుల ఏర్పాటు, ఈనెల 19న విద్యుత్ పొదుపుపై అవగాహన కొరకు గ్రామీణ ప్రాంతాలలో జానపద కళాకారులు మరియు జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈనెల 20 న విద్యుత్ పొదుపు వారోత్సవాల ముగింపు కార్యక్రమం బహుమతులు ప్రదానం ఉంటుం దన్నారు. కార్యక్రమం లో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, రామచంద్రపురం కార్యనిర్వాహక ఇంజినీర్ వై.విజయనంద్, సహాయ ఇంజినీర్లు, లైన్ మెన్స్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వారోత్సవాల ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ శుక్లా



ఐ.పోలవరం మండలం పాత ఇంజరం సచివాలయం వద్ద డిస్ప్లే బోర్డు ఆవిష్కరణ

వైసిపి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

రాష్ట్రంలో వైసిపి పాలనలో అభివృద్ధి, సంక్షేమ జరిగిందని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. పాతఇంజరం సచివాలయం వద్ద ఎపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం గురువారం నిర్వహించారు. వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కొండేపూడి కపావర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్పిటిసి సభ్యులు. ముదునూరి.సతీష్ రాజు వై.సి.పి.మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు హాజరై మాట్లాడారు. సిఎం మారిపోతే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని, అందుకే మరోసారి సిఎం జగన్ను గెలిపించాలని వారు అన్నారు. వై.సీ.పి. పాలనలో అందించిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముందుగా మా నమ్మకం నువ్వే జగన్ జండా ను ఆవిష్కరించారు. అనంతరం డిజిటల్ సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోర్త రాఘవులు, పేరాబత్తుల కొండయ్య, పెద్దిరెడ్డి రాంబాబు, కాశి ధర్మేంద్ర కుమార్, చప్పిడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** పాశర్లపూడి సచివాలయం 2పరిధిలో రూ.23.43కోట్లు అభివృద్ధి, సంక్షేమము కార్యక్రమాలు చేసినట్లు వైసి.పి. మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము అన్నారు. సర్పంచ్ కొనుకు ప్రేమ జ్యోతి ఆధ్యక్షతన గురువారం వైఎపినీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది సంక్షేమం తెలిపే డిజిటల్ బోర్డు ను సర్పంచ్ ఆవిష్కరించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-అయినవిల్లి

అబ్బిరెడ్డి రాందాసు ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అబ్బిరెడ్డి సురేష్ పుట్టినరోజు గురువారం ఘనంగా నిర్వహించారు. శానపల్లి లంక దేవి సెంటర్, కె.జగన్నాధపురం బంగాళా సెంటర్ లో విజయ భేతాళ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సామాజిక సంఘ సేవకులు గంగుమళ్ల శ్రీనివాస్, వల్లభ రెడ్డి వాసు, నల్లా గణేష్, నల్లా నాగు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం మండలం బండారులంకలో విద్యార్థులకు ట్యాబ్ లు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని బాల

ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఎస్ఎలొపి.బాల అధ్యక్షతన గురువారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అమలాపురం మండల విద్యాశాఖ అధికారిని సరేళ్ళ దుర్గాదేవి పాల్గొని విద్యార్థులకు భవిత సెంటర్ ద్వారా వివిధ శిక్షణలపై ఆవాహన కల్పించారు. జిల్లా స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.వినికిడి లోపం గల విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా సమకూర్చిన ప్రత్యేక టాబ్స్ ను అందజేశారు. అల్లవరం మండలం గోడిలంక గ్రామానికి చెందిన రుద్రరాజు సీతాపతి రాజు ఎడ్యుకేషనల్ ట్రస్ట్, మోసగంటి గంగయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రస్ట్ వారు సమకూర్చిన 25 కుర్చీలను,ఎస్టియు నాయకులు నాగిరెడ్డి శివప్రసాద్ విద్యార్థులకు సంపూర్ణ భోజనం ప్లేట్లు,టిఫిన్ ప్లేట్లు,గ్లాసులు పాఠశాల హెచ్ఎం మాతా శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, మండల విద్యాశాఖ అధికారి సోమిరెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సౌక ర్యార్థం భవిత కేంద్రాన్ని అభివృద్ధి చేసిన దాత ఐ.సత్యనారాయణను సత్కరించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తుపానుకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నీట మునిగిన వరిచేలను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిసిసి జనరల్ సెక్రెటరీ అయితాబత్తుల సుభాషిని, పిసిసి సభ్యురాలు దోనిపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సైమన్ కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మతి చెందిన మందపల్లి సైమన్ ప్రసాద్ కుటుంబ సభ్యులకు రూ.మూడు లక్షల చెక్కును యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డివి రాఘవులు, కుటుంబ సంక్షేమ పథకం అధ్యక్షులు జ్యోతి బసు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుటుంబంలో ఎవరికైనా కుటుంబ సభ్యులు కోల్పోయిన సందర్భంలో వారికి ఆసరాగా ఉంటుందని 1995లో చిట్టిబాబు ఆలోచన నుంచి కుటుంబ సంక్షేమ పథకం పుట్టిందన్నారు. ప్రారంభంలో రూ.30 వేల నుంచి దశలవారీగా ఈరోజు రూ.మూడు లక్షలు సంఘీభావ విరాళం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ చల్లా రవికుమార్, మండపేట, ఆలమూరు ఎంఇఒలు సోమిరెడ్డి, పి.శాలెం రాజు, రాష్ట్ర కౌన్సిలర్ గోపాలకృష్ణారెడ్డి, రూరల్ అధ్యక్షులు ఎం.త్రినాధరావు, యుటిఎఫ్ నాయకులు నల్లి విశ్వనాథ్, పెంకే వెంకటేశ్వరరావు, ఎంటివి ఎ.సుబ్బారావు, జి.రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యువగళం ముగింపు సభకు తరలిరావాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర ముగింపు ఎన్నికల శంఖారావం సభకు పార్టీ శ్రేణులు తరలిరావాలని అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు పిలుపు నిచ్చారు. టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన గురువారం గొల్లవిల్లిలో టిడిపి మండల సమావేశం నిర్వహించారు.ఈనెల 20న శ్రీకాకుళం జిల్లా భోగాపురంలో లోకేష్ పాదయాత్ర విజయవంతంగా ముగుస్తుందన్నారు. ఆ రోజు సాయంత్రం భోగాపురంలో లక్షలాదిమంది తో విజయోత్సవ ఎన్నికల శంఖారావ బహిరంగ సభ జరుగుతుందన్నారు. సమావేశంలో సర్పంచ్ లు చిక్కం పెదబాబు, నల్లా బాపండి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు

పాడి రైతులకు కోసం పథకాలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

పాడి రైతుల కోసం అనేక పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆలమూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఎడిఎ డాక్టర్ హెచ్ఎల్.అనిత పేర్కొన్నారు . గురువారం కపిలేశ్వరపురం పశు వైద్యశాల కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ అనిత మాట్లాడారు.కొత్తగా ఆవులు, గేదేలు, ఎదలకి వచ్చినప్పుడు ఇప్పటి వరకూ ఎద ఇంజక్షన్ ఇస్తున్నారన్నారు. గిత్త, పెయ్య అనేది పుట్టేవరకూ తెలియనిదైతే పాలు కావాలంటే పేయ్య దూడ పుట్టెలా ఇంజెక్షన్ (ఎస్ఎస్-ఎస్) సెమెన్ని పాడి రైతు ఇష్టం పై చేస్తారని తెలిపారు. అలాగే పశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం పశు ఇన్సూరెన్సులు పథకాలు, టాగ్ వేయడం, ఆరోగ్య రక్షణ పూర్తి వివరాలు తెలిపే హోలోగ్రామ్ కార్డ్స్ నమోదు కంప్యూటరీకరణ చేసి రైతులకు పంపిణీ చేస్తామన్నారు. అత్యవసర సమయాల్లో టోల్ ఫ్రీ నంబర్ 1962 ఫోన్ చేస్తే తమ సిబ్బంది వ్యవసాయ క్షేత్రానికి స్వయంగా వచ్చి పశువులకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు . అనంతరం ఆసుపత్రి రికార్డులని పరిశీలించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.ఇందుప్రియ, వెటర్నరీ అసిస్టెంట్ వై.శివకుమార్, వి.సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే 'గడప గడపకూ మనప్రభుత్వం'

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారానే గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం వెలిచేరు లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్ఎ ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు ఈ సందర్భంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దష్టి తీసుకువచ్చారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఆప్కా చైర్మన్ కప్పల శ్రీధర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముదునూరు రామరాజు, సర్పంచ్ వేముల శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యుడు తూము రాంబాబు , ఎంపిడిఒ నాతి బుజ్జి. పరిపాలన అధికారి టివి.సురేంద్ర రెడ్డి మండల విస్తరణ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** అమలాపురం మండలం పేరూరు గ్రామపంచాయతీ పరిధిలో మూడవరోజు గురువారం గ్రామ సర్పంచ్ దాసరి అరుణ అధ్యక్షతన గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని డాక్టర్ పినిపే శ్రీకాంత్ ప్రారంభించారు. ఆయన గడపగడపకు తిరిగి ప్రభుత్వం అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. అలాగే స్థానిక ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలియజేసిన వారి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు, ఉప సర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో కపిలేశ్వరపురం విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కపిలేశ్వరపురం జెడ్పి ఉన్నత పాఠశాల్లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని కాదా మమత ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచింది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఈనెల న్యూఢిల్లీలో జరిగే పోటీలలో పాల్గొంటుందని పాఠశాల హెచ్ఎం వంగా శ్రీనివాస్ గురువారం తెలిపారు. విద్యార్థిన్ని పాఠశాల పిడి గుబ్బల వేణుగోపాల రావును, పి ఈ టి వాసంశెట్టి రవికుమార్ లను అభినందించారు. గుత్తుల వీర బ్రహ్మం టీచర్ ద్వారా కాకినాడ సత్య స్కాన్ అధినేత కాదా వెంకటరమణ రూ.5 వేలు, కపిలేశ్వరపురం మండల శెట్టి బలిజ సంఘం రూ.2 వేల విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేశారు

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం పలువురు విరాళాలు సమర్పించారు. రాజమహేం ద్రవరానికి చెందిన శ్రీనివాస్, శక్తి శ్రీదేవి దంపతులు రూ.70వేలు, అమలాపురానికి చెందిన ఎన్.సీతారామరాజు, అన్నపూర్ణ దంపతులు రూ.10 వేలు, గణపవరం మండలం కేశవరం చెందిన పి.సన్యాసి రావు, నళిని దంపతులు రూ.10 వేలు, బిక్కవోలు మండలం కాపవరానికి చెందిన కె.దుర్గా వీర్రాఘవ రెడి, మహాలక్ష్మి దంపతులు రూ.10 వేలు, ఆలమూరు చెందినడి నాగేశ్వరరావు, వీర వెంకట రమ్య దంపతులు రూ.10, 116, ఆత్రేయపురానికి చెందిన వి.దిలీప్ వర్మ రూ.10, 116 రూపాయల విరాళాలను ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజులకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాలను అందజేశారు వీరికి ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన నిర్వహించేందుకు హైదరాబాద్కు చెందిన జాపాల విశ్వేశ్వరరావు రూ. 5,500, అక్కిరెడ్డి వెంకట రాజ్ కుమార్ రూ.5 వేలు ఆలయ ఇఒ కృష్ణ చైతన్యకు అందజేశారు. వీరికి అర్చకులు ఆశీర్వచనం చేసి, శ్రీ స్వామి వారి ఫొటో, చరిత్ర పుస్తకంతో అందజేశారు.